సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,11 మార్చి 2025


## మూడవ నేత్రంతో నేరాలు అదుపు చేసే దిశగా అడుగులు

**- 13 డ్రోన్లు గాలిలోకి ఎగురవేసిన కలెక్టర్,ఎస్పీ**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న నేరాల వ్యవస్థను అదుపు చేసే దిశగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్,జిల్లా పోలీస్ సూపర్డెంట్ జి.బిందు మాధవ్‌తో కలిసి డ్రోన్లలో తర్ఫీదు పొందిన పోలీసులతో ప్రయోగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు నేరాలను అదుపు చేసేందుకు సాంకేతికతను ఉపయోగిం చుకుని నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చే విధంగా ఈ డ్రోన్లు ఉపయోగపడతాయని, మొదటి విడతలో భాగంగా 13 డ్రోన్లను అన్ని స్టేషన్లకు ఇచ్చామని, రానున్న కాలంలో మరిన్ని డ్రోన్లు కొనుగోలు చేసి నేరాలను అదుపు చేసేందుకు ఉపయోగించి, నేరం చేయాలన్న ఆలోచన కూడా లేకుండా చేస్తామని,అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, కాలేజీలు వద్ద రేష్ డ్రైవింగ్ చేసినా ఈ డ్రోన్లతో కనిపెట్టి వారిపై కేసులు పెడతామని అన్నారు.అనంతరం ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టరుకు ఒక డ్రోన్ చొప్పున వారికి అప్పగించారు.

### పీజీ ఆర్ఎస్ ఆర్జీల పరిష్కార విధనంలో

# హేతుబద్ధత ఉండాలి

- క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారం వాస్తవ పరిస్థితిని అంచనా వేయాలి
- జిల్లాలో అన్ని శాఖల యంత్రాంగం పరిపాలనాపై దృష్టి కేంద్రీకరించాలి
- జిల్లా స్థాయిలో 182, మునిసిపల్ స్థాయిలో 41, డివిజన్ మండల స్థాయిలో 61 అర్జీలు స్వీజరణ
- కలక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కార విధానం అన్ని స్థాయిల్లో అధికారులు ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడుతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడు తూ ఎన్నికల నియమావళి పూర్తయినందున వివిధ స్థాయిల్లో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఏది హేతుపద్ధతతో కలిగి పరిష్కారం చూపాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు దిగువ స్థాయి సెక్షన్ సిబ్బందిపై ఆధారపడకుండా వాస్తవంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని పరిష్కరించాలన్నారు. అర్జిదారులు సంతృప్తి వ్యక్తం అయ్యేలా ఆయా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని సూచించారు. అర్జుదారులను స్వయంగా కలిసి వాస్తవ పరిస్థితిని అర్థం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. స్వయంగా కలిసిన వివరాలు ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చెయ్యడం ముఖ్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, శాసన సభ్యులు ప్రజా వేదిక, ఆన్లైన్ లో ఉన్నతాధికారుల ద్వారా వొచ్చిన 285 అర్జీలు పరిష్కారం చెయ్యాల్సి ఉందన్నారు. పోలీస్ 61, విద్యుత్31,రెవెన్యు65, పంచాయతి రాజ్ 28, వ్యవసాయ శాఖ 6 ఉన్నాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం అయ్యే అర్జీలు జిల్లా కేంద్రానికి రావడం,ఒకే ఫిర్యాదు పలు సార్లు రావడం గుర్తించామన్నారు. భూములు , సర్వే, విభజన, మ్యుటేషన్, వితంతు, వృధ్యాప్య, దివ్యంగుల పెన్షన్ల కోసం,రేషన్ కార్డులు తదితర అంశాలపై అర్జీలు వస్తున్నాయని, సచివాలయం స్థాయిలో వివరాలు నమోదు చేసి ఆర్జిదారునికి వివరించాలన్నారు. ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారికి తెలియ చెయ్యాల్సి ఉంటుందన్నారు.

**-దివ్యంగులకు 3 వీల్ చైర్స్, 10 హియరింగ్ ఎయిడ్స్ పంపిణి:**
పీజీఆర్ఎస్‌లో జిల్లా ప్రత్యేక అవసరాల,వృద్దులసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు వీల్ చైర్స్, 10 వినికిడి యంత్ర పరికరాలను - తరువాయి 2లో..



## సమస్యలపై పెద్ద సంఖ్యలో వినతులు

**- ఐటీడీఏ గ్రీవెన్స్‌కు పోటెత్తిన జనం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్:**రంపచోడవరంఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు వివిధ సమస్యలపై పెద్ద ఎత్తున ప్రజలు వినతులు అందజేసారు.స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ, ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి. రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 116 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వై.రామవరం మండలం కానివాడ పంచాయతీలో 83 మంది రబ్బరు రైతులకు రబ్బరు ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని, జాజి వలస గ్రామం నుండి పెద్దలోవ గ్రామ వరకు రెండు కిలోమీటర్లకు బీటీరోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కానివాడ గ్రామం నుండి - తరువాయి 2లో..



## మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో కాకినాడ - జొన్నాడ ఆర్‌అండ్‌బి రోడ్డుపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.రామచంద్రపురం నుండి అమరావతి అసెంబ్లీకి బయలుదేరిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను చూసి చలించిపోయారు.మంత్రి తన కాన్వాయ్‌ని తక్షణమే నిలిపివేసి వివరాలు - తరువాయి 2లో..

## వెంకన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- సూర్య పత్రికలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై సమీక్ష
- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలు కల్పనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు ఆయన పలుఅభివృద్ధిపనులను ప్రారంభిం చారు. వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గోకుల మాత అన్నదాన భవన నిర్మాణానికి తాత్కాలిక అన్నదాన భవనంలో నిర్మించిన ఫ్లోరింగ్‌ను అదనపు గోశాలను చలివేంద్రాన్ని ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్ల కోసం చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలిం చారు.సూర్య పత్రికలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు అధ్యక్షతన - తరువాయి 2లో..

# వసుందర డైమండ్ జ్యూవెలరీ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయండి







**- సంస్థ ప్రతినిధి ధనలక్ష్మి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సర్పవరం జంక్షన్‌లో గల జయ స్పందన ఫంక్షన్ హాల్లో ఈ నెల 10, 11 రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వసుందర డైమండ్ జ్యూవెలరీ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని సంస్థ ప్రతినిధి ధనలక్ష్మి కోరారు. వసుందర డైమండ్ జ్యూవెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. వసుందర డైమండ్ జ్యూవెలరీ ప్రతినిధి ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర ప్రముఖులు, సంస్థ కస్టమర్స్ రమ, నీరజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు, సరికొత్త బ్రెయిడల్ కలెక్షన్ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ధనలక్ష్మీ మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో 2 లక్షలు కొనుగోలు చేసిన కస్టమర్లను లక్కీడ్రాలో ఎంపిక చేసి డైమండ్ రింగ్ బహుమతిగా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఎగ్జిబిషన్లో గోల్డ్ డైమండ్ యాంటిక్ కలెక్షన్‌ను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు రమా, నీరజ, కస్టమర్లు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**మొదటిపేజి తరువాయి**

సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం భక్తుల తాకిడి పెరగటం వల్లే కొన్ని ఇబ్బందులు వచ్చాయని, వాటిని సరిదిద్దటం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు, తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు దర్శనం కల్పించారని తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం గత పాలకులు చేసిన నిర్లక్ష్యం వల్ల నేటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తు చేశారు.వాటిని సరిదిద్దడం కోసమే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. వాటివల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారి దర్శనానికి అవకాశం లభిస్తుందన్నారు. అలాగే మిగతా అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేసి వాటిని ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెస్తామని, కాలి నడకన వచ్చే భక్తులకు దారిలో మరుగుదొడ్లను నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న గ్రామస్తుల కొన్ని నివాస భవనాలను దేవస్థానం తీసుకుందని, వాటిని ఖాళీ చేయిస్తున్నామని భవనాలను కూల్చివేస్తామని దాంతో భక్తుల ప్రదక్షిణలు మరింత సులభతరం అవుతున్నాయని అన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు పూర్తి స్థాయిలో అమలు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, పనులలో జాప్యం చేస్తే సహించేది లేదని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలయానికి వచ్చే భక్తుల వసతుల కల్పనకు కష్టపడి పని చేయాలని సూచించారు. నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని, వచ్చే నెల 7 నుండి 13 వరకు జరగనున్న స్వామివారి కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని, అప్పటికల్లా ఆలయంలో జరిగే పనులన్నీ పూర్తిచేయాలని దేవస్థానం అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

అభివృద్ధి పనులలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు, తాసిల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్ రామన్, సీఐవిద్యాసాగర్ ఎస్సై ఎస్.రాము, ఏపుగంటి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల డిమాండ్ల సాధనకై ఈ నెల 12న మహా ధర్నా



**- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు ఉపాధ్యక్షులు కే సింహాచలం**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కే సింహాచలం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మంగితుర్తి విరవాడ, వెల్దుర్తి, పి. తిమ్మాపురం, రాయవరం, రాపర్తి గ్రామలలో కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి నిధులను తగ్గించడం జరిగిందని, వేసవి కాలంలో ఇస్తున్న సమ్మర్ అలవెన్స్ ను రద్దు చేయడం, గడ్డపార, మంచినీటికి, గంపకిస్తున్న వేతనాలను ఇవ్వకుండా నిలిపివేశారని, పనుల దగ్గర ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం మూలంగా ఉపాధి కూలీలు వడదెబ్బకు మృత్యువాత పడుతున్నారని ఆరోపించారు.

పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గడ్డపార, గంప,పనిముట్లు అందజేయాలని, పనిచేసిన ఉపాధి కూలీలకు వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం ద్వారా వంద రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ ధరలు పెరిగాయని వాటికి అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలను రోజుకు 500 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన విజయవాడలో జరిగే మహా ధర్నాను ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఊబా బుల్లబ్బాయి, కాల్దారి రాఘువ , డెక్కల లాజరు, దవ్వాల, కృష్ణ, దవ్వాల సుబ్బు ,లక్ష్మి, రత్నం, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పీజీ ఆర్ఎస్ ఆర్జీల పరిష్కార విధనంలో హేతుబద్ధత ఉండాలి

**మొదటిపేజి తరువాయి**

కలెక్టర్ పి ప్రశాంతి, జెసి చిన్న రాముడు అందచేశారు.

ఉండ్రాజవరంసత్యవాడగ్రామానికిచెందిన సూర్యనారాయణ మూర్తి సర్వే నెంబరు 1045/2 రోడ్డు విస్తరణ కొరకు 24 సెంట్లు స్థలం అందించామని పరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. చాగల్లు కు చెందిన రవికుమార్ తన ఇంటి నిర్మాణం కోసం పాత ఇంటిని కూల్చి వేయడం జరిగిందని పక్క స్థలం వారు ఖాళీ స్థలంలో ఉన్న మరుగుదొడ్డి ధ్వంసం చేసి ఆక్రమణ చేశారని అర్జీ ఇచ్చారు. వృద్ధుల పట్ల పిల్లలు, వారి వారసులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని 2007 సీనియర్ సిటిజెన్ చట్టం అనుసరించి వృద్ధులకు తగిన భద్రత కల్పించాలని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ తరపున నిడదవోలు కి చెందిన జిల్లా అధ్యక్షులు కే నిర్మల విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి రూరల్ రాయుడుపాకల గ్రామానికి చెందిన బి శ్యాం ప్రసాద్ వికలాంగుల పింఛన్ కోసం దరఖాస్తు చేశారు. రాజమండ్రి కి చెందిన ఏవి సురేష్ కుమార్ సర్వే నెంబరు 942 , 944/12 , 993 సర్వే నెంబర్లలో భూములకు చెందిన దారి మార్గం లేదని కొందరు ఆక్రమించుకున్నారని అర్జీ చేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, డిఎస్పీ భవ్య కిశోర్, సిపివో ఎల్. అప్పలకొండా, డిఎల్డివోలు పీ.వీణా దేవి, ఏ.స్లీవా రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలపై పెద్ద సంఖ్యలో వినతులు

**మొదటిపేజి తరువాయి**

జిటి మామిడి గ్రామం వరకు ఆరు కిలోమీటర్లకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, కానివాడ గ్రామంలోని పక్కా స్కూల్ భవనం ఏర్పాటు చేయాలని కానివాడ పంచాయతీ సర్పంచ్ పల్లాల శిల్పారాణి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని బొడ్డగండి పంచాయతీ పరిధిలో మంగంపాడు 15 గ్రామాలకు, డొంకరాయి 8 గ్రామాలకు, బొడ్డగండి 12 గ్రామాలకు మూడు పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మంగంపాడు గ్రామంలో వీధులకు డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని సరంకోట అబ్బాయి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురైన దేవీపట్నం మండలం మడిపల్లి గ్రామంలో సుమారు 12 ఎకరాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ల్యాండ్ టు ల్యాండ్ మంజూరు చేయాలని ముర్ల సూర్యవతి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలంలో మారేడుమిల్లి గ్రామం నుండి చింతలపూడి గ్రామం వరకు సుమారు 12 కిలోమీటర్లు ప్రారంభించిన రోడ్డు పనులు మధ్యలో ఆపివేయడం జరిగిందని, వెంటనే రోడ్డు ప్రనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలని, అదేవిధంగా పందిరిమామిడికోట గ్రామంలో ఇంటింటికి త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని రేవుల జానకి రెడ్డి, రేవుల కృష్ణారెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఏజెన్సీ ప్రాంతంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిఎల్ఎఫ్ సి కేసులు సత్వరం పరిష్కరించాలని జిల్లా వాల్మీకి సంఘ అధ్యక్షులు గొర్లె. చిన్న నారాయణరావు, గొర్లె రాజబాబు, కొక్కుల నాని బాబు, డి.రాంబాబు దరఖాస్తు సమర్పించారు.

ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.రుక్మాండయ్య, రంపచోడవరం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎడియం అండ్ హెచ్ఓ డాక్టర్ జి.శిరీష, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, డిఎల్డిఓ కె. కోటేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి ఆర్ఎం డాక్టర్ వెంకట ఇందిర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, గాబ్రియేలు, రవికుమార్, తాసిల్దార్ పి.రామకృష్ణ, ఎంపీడీవో యస్.శ్రీనివాసరావు దొర, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్,స్వామి, రవీంద్రబాబు, స్వామి, త్రిమూర్తులు, పిఏఓ ఎల్.రాంబాబు, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి, ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు, వెలుగు ఏపీడి దేగలయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మల్లికార్జునరావు, సాయి సతీష్, పి.వెంకటరమణ, చైతన్య, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, డిడి ఆఫీస్ సూపరిడెంట్ బి.కిషోర్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

**మొదటిపేజి తరువాయి**

అడిగి తెలుసుకున్నారు. ఆయన స్థానికులు,పోలీస్ సిబ్బంది సహకారంతో ఆమెని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి కాన్వాయ్ లో తీసుకువెళ్లి అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆసుపత్రిసిబ్బందికి ఆదేశించారు.అనంతరం విజయవాడ అమరావతి అసెంబ్లీ సమావేశాలకు మంత్రి బయలుదేరారు.ఇది గమనించిన స్థానికులు ఆయనను అభినందించారు.

# హోప్ హైలాండ్‌లో ఎకో టూరిజంని అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలి





**– అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** హోప్ హైలాండ్ లో ఎకో టూరిజంని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎ.రవీంద్రనాథ్ రెడ్డి, పోర్టు అధికారి కెప్టెన్ ధర్మశాస్త్ర, అటవీ, పర్యాటక, మత్స్య, మెరైన్ పోలీస్ శాఖల అధికారులతో కలిసి హోప్ ఐలాండ్‌లో పర్యటించారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి హోప్ ఐలాండ్ కు చేరుకుని అక్కడి ప్రదేశాలను పరిశీలించారు. ఎకో టూరిజంని అభివృద్ధికి అనువుగా ఉన్న పరిస్థితులు, హోప్ హైలాండ్ పరిధి, మడ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, సందర్శకులకు బోటింగ్ సౌకర్యం ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆయా శాఖల అధికారులతో ఈ సందర్భంగా చర్చించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోప్ ఐలాండ్ ప్రాంతాన్ని పర్యాటక రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి కె.కరుణాకర్ బాబు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్, సెక్షన్ అధికారి ఎం.నాగార్జున, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ గంగా బాబు, పోర్ట్ సీఐ పి.సునీల్ కుమార్, మెరైన్ ఎస్సై పి.సురేష్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులను విస్మరించడంపై ఫిర్యాదు



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలములో ఐటీడీఏ – ఉద్యానవన శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న వ్యవసాయ పరికరాల పంపిణీలో మండల ప్రథమ పౌరురాలైన ఎంపీపీని విస్మరించడం చాలా విచారకరమని రంప చోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యానవన శాఖ ద్వారా ఏ పరికరాలు పంపిణీ చేయబడతాయో సంబంధిత ఉద్యానవన అధికారులు క్రింద ఉండే వ్యక్తులు వారికి కావలసిన వారికి మాత్రమే రహస్యంగా సమాచారం చేరవేసి, అత్యంత రహస్యంగా పరికరాలు పంపిణీ చేయడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి అని ఆమె ఐటీడీఏ అధికారులను ప్రశ్నించారు.

గతంలోను ఇలా అనేకసార్లు జరిగినా వారి ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధినైన ఎంపీపీ ను ప్రోటోకాల్ ప్రకారం పరికరాల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానించని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. మరోసారి ఈవిధంగా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బంధం శ్రీదేవి కోరారు.

# న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని రంపచోడవరంలో సబ్ కలెక్టర్ కల్పశ్రీ కు ఆదివాసీ జేఏసీ నాయకులు వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ కల్పశ్రీ కు వివిధ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, జీడిపిక్కలను రైతు సేవ కేంద్రాల (రైతు భరోసా) ద్వారా కొనుగోలు చేయాలని, ఆదివాసి రైతులు పండించిన జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని, ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్‌లో ఏఎన్ఎం పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని, దేవారం గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు టైమింగ్స్ మార్పు చేయాలని, చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికలపాడు గ్రామంలో సురక్షిత మంచినీటి ఆరో ప్లాంట్ మంజూరు చేయాలని, చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికలపాడు గ్రామస్తులకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని, పోతవరం గ్రామం నుండి చిన్నారి గండి గ్రామం వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని, ఏజెన్సీ మారుమూల గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన తారు రోడ్లు మంజూరు చేయాలని, దేవారం, ఇందుకూరు, చొప్పకొండ గ్రామపంచాయతీలు పరిధిలో శిథిల వ్యవస్థలో ఉన్న అంగన్వాడి బిల్డింగులు తొలగించి కొత్త అంగన్వాడి బిల్డింగులు మంజూరు చేయాలని, ఆదివాసి నిరుద్యోగులకు రంపచోడవరం కేంద్రంగా ఉచిత సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలకు హాస్టల్స్‌కు సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని, దేవారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 11 చెరువులకు తూములు మరియు కళింగులు కొత్తవి నిర్మించాలని, జీడిపిక్కల ఫ్యాక్టరీలు అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసి ఆదివాసి యువతకు ఉపాధి కల్పించాలని చేయాలని, ఇందుకూరుపేట, కొండ మొదలు, దేవీపట్నం పి.హెచ్.సి లకు తక్షణమే అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అందజేసామన్నారు. ఈ సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఆదివాసి జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వీర వెంకట సత్యనారాయణ దొర, ఆదివాసి జేఏసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చవలం శుభకృష్ణ దొర, ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఉబలంక గ్రామం లో చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామానికి చెందిన వందే విజయకుమారి (40) పని నిమిత్తం భర్తతో కలిసి రావులపాలెం బైక్‌పై వచ్చి తిరిగి వేళ్ళు చుండగా బొబ్బర్లంక రావులపాలెం ఆర్ అండ్ బి రోడ్డుపై ఉబలంక సమీపంలో టిప్పర్ లారీ ఢీకొట్టగా లారీ కింద పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలానికి పోలీస్‌లు చేరుకుని కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# హిందూ ధర్మం విశ్వవ్యాప్తికై విశేష పూజలు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** నడకుదురు రామలింగేశ్వర కాలనీలో వెలసిన శ్రీ విజయ గణపతి స్వామివారి ఐదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిపర్న మాణిక్యాలరావు జ్ఞాపకార్థం అతని కుమార్తె మరియు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు అయిన టి.ఆదిలక్ష్మి, రామలక్ష్మి, సూర్యప్రకాశరావులు కుటుంబం అంతా కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వారందరికీ భోజనాలు ఏర్పాటు చేసి స్వామివారికి విశేష పూజలు చేశారు. గొట్టిముక్కల సుందర విశ్వేశ్వరరావు పూజారిచే పిల్లలచే నృత్య కార్యక్రమాలు, పెద్దలచే ఊరేగింపులు అభిషేకాలు, అర్చనలు, భజన కార్యక్రమం చేయించారు. యంగ్ మైండ్స్ రేపటి కోసం పౌండర్ వాకాడ వెంకటరమణ చిన్న మాస్టారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హిందువులు అంతా బంధువులుగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా టి.ఆదిలక్ష్మిని సత్కరించారు. ఈ సందర్భంగా టి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తమ నాన్న పేర మీద ఆయన గుర్తుగా ఈ పూజా కార్యక్రమాలు చేయిస్తున్నామని, హిందూ ధర్మం విశ్వవ్యాప్తికై ఇటువంటి కార్యక్రమాలు అందరూ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అచ్చిరెడ్డి, శ్రీమన్నారాయణ, చాగంటి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 10 అర్జీలు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 10అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జి.ఉష, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ధర్నా



– చట్ట ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ : అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను తుని, సామర్లకోట ప్రాంతాలలో పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కచేరిపేట సుందరయ్య భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ కలెక్టరేట్ కి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, శంఖవరం రాజేశ్వరి, పిఠాపురం గంగాభవాని మాట్లాడుతూ చారిత్రక 42 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా జీతాలు పెంచకపోవడాన్ని అంగన్వాడీలు తప్పుపట్టారు. గ్రాట్యుటీకుండగా వేతనాలు పెంచకుండా, చనిపోయాక మట్టిఖర్చులు 20 వేలు ఇస్తామని అంగీకరించి, 15 వేలే చెల్లించేలా జీవో ఇచ్చినందుకు కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడీలకు గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునేది లేదన్నారు. సెంటర్ అద్దెలు, వంట ఖర్చులు నెలల తరబడి బకాయిలు పెడితే ఇచ్చే 11వేల వేతనం వీటికే సరిపోతుండగా, కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, మొబైల్ యాప్ పని భారాన్ని తగ్గించాలని, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని, మినిట్స్‌లో అంగీకరించిన అంశాలన్నిటికీ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ, నగర కో కన్వీనర్ పలివేల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, అంగన్వాడీలు సత్యవతి, వీరవేణి, నారాయణమ్మ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన 'పాడా' ప్రాజెక్టు డైరెక్టర్ చైత్రవర్షిణి



కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థ పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) ప్రాజెక్టు డైరెక్టర్ గా నియమితులైన చైత్రవర్షిణి సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాడా పరిధిలోని అంశాలు చర్చించారు. పిఠాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆమెకు సూచించారు. అదేవిధంగా కాకినాడ జిల్లా పర్యాటక శాఖ ఇన్చార్జి అధికారిగా చైత్రవర్షిణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

# ఘనంగా ఆమనగంటి శ్రీరాములు జయంతి వేడుకలు




కాకినాడ, మేజర్ న్యూస్ : ఏపిఎన్‌జిజిఓ సంఘం వ్యవస్థాపకుడు మరియు అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఎఐఎస్‌జిఈఎఫ్) వ్యవస్థాపకులు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులుగా పనిచేసి, ఉద్యోగుల హక్కుల కోసం జీవితకాలం పోరాడి వారి అభివృద్ధికై అహర్నిశలు పోరాటం చేసిన కామ్రేడ్ ఆమనగంటి శ్రీరాములు 104వ జయంతిని పురస్కరించుకుని సోమవారం కాకినాడ ఎన్.జి.జి.ఓ.హోం నందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్.జి.జి.ఓ.అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్‌రావు అధ్యక్షతన ఘనంగా జరిగిన జయంతి వేడుకలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్.జి.జి.ఓ.కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర రావు, కోశాధికారి పద్మ మీనాక్షి, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, ఎన్.జి.జి.ఓస్. మహిళా విభాగం చైర్ పర్సన్ బి.సుజాత, జిల్లా మహిళా విభాగం కో–చైర్ పర్సన్ భారతి, కాకినాడ టౌన్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, కార్యదర్శి వై.రామకృష్ణ, ఉపాధ్యక్షులు వి.జయలక్ష్మి, కోశాధికారి సతీష్, సంయుక్త కార్యదర్శి డి.రామ్మూర్తి, ఎం.శ్రీరాములు, కె.రమేష్, ఎం.కనక దుర్గాలక్ష్మి పాల్గొని జయంతి వేడుకలను జయప్రదం చేశారు.

# పీ4 కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి

-సర్వే, గ్రామ సభల విజయవంతం చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి -కలెక్టర్ పి.ప్రశాంతి



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :ప్రభుత్వ,దాతల,ప్రజల భాగ స్వామ్యంతో స్వర్ణ ఆంధ్ర@2047 దిశగా అడుగులు వేయడంలో రెండో విడత లో తూర్పు గోదావరి జిల్లాలో ప్రణాళికలను సిద్ధం చేశామని, ఆమేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సోమవారం ఉదయం పీ4 పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో వున్న 20% అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పి4 మోడల్‌ను అనుసరించడం వల్ల ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10% తెలుగు ప్రవాసులు మరియు అధిక సంపన్నవ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం చుట్టడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయడంలోప్రజల భాగస్వామ్య సంప్రదింపు కాలపరిమితి మార్చి 9 వ తేది నుంచి 25వ తేదీ వరకు ప్రజలు వారివిలువైన అభిప్రాయాన్ని అందించడానికి ఇక్కడ స్కాన్ చేయడం పి4 ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.

-ప్రణాళికా శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

తూర్పుగోదావరి జిల్లాలో 2వ దశ కోసం గ్రామ వార్డు సచివాలయం పరిధిలో 2025 మార్చి 8నుండి 18మార్చివరకు సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2వ దశ గ్రామసభల షెడ్యూల్ 21 మార్చి నుండి 24 మార్చి, 2025 వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే, ప్రజల అభిప్రాయ సేకరణ , గ్రామ సభల్లో ప్రతిపాదనలని అనుసరించి మార్చి 27 నాటికి రాష్ట్ర స్థాయి లో డేటా ఖరారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆమేరకు జిల్లాలో చేపట్టవలసిన క్షేత్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమర్ధవంతంగా పూర్తి చెయ్యాలని కలెక్టర్ కోరారు. ప్రజాభిప్రాయం ద్వారా, వారి ఆలోచన లని అనుసరించి రాష్ట్ర ముఖ్యమంత్రి మార్చి 30 న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల, 1వ దశ సర్వే మరియు 2వ దశల గ్రామసభల షెడ్యూల్ ప్రకారం పి 4 సర్వే ద్వారా సేకరించిన దిగువన 20% బిపిఎల్ డేటా ఆమోదం కోసం జిల్లా పంచాయతి అధికారి, ఎంపిడివో మరియు పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సభల నిర్వహణకు అవసరమైన సూచనలను జారీ చేసినట్లు తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చంద్ర రాముడు వీఆర్వో టి సీతారామమూర్తి సి పి ఓ ఎల్ అప్పలకొండ డిపిఓ శాంతామణి డి ఎల్ డి ఓ స్లివా రెడ్డి, , వీణాదేవి , తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా నిర్మూలనకు అందరూ సహకరించాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో నాటు సారా నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని రంపచోడవరం ఎక్సైజ్ సిఐ శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి ఆదేశాలు మేరకు అనకాపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సుర్జిత్ సింగ్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ సూచనలు మేరకు రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ సిబ్బందితో కలిసి నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం గంగవరం మండలం ఏ కేటగిరి గ్రామమైన పాత రామవరం, అలాగే దేవీపట్నం మండలం ఏ కేటగిరి గ్రామమైన ఎస్.రామన్నపాలెం, బి కేటగిరి గ్రామమైన చిన్నభీంపల్లి గ్రామాలు సందర్శించి పెద్దల సమక్షంలో గ్రామసభలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నాటుసారా వలన కలుగు దుష్పరిణామాలు గురించి ప్రజలకు వివరించారు. అలాగే మూడు గ్రామాలలో కళాజాతలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ నాటు సారా దుష్పరిణామలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం పోలీస్ ఎస్ఐ, పాత రామవరం గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు. అలాగే రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సిఐ శ్రీధర్ తెలిపారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థాన చైర్మన్ ఆకస్మిక మృతి

– అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ, సిబ్బంది సంతాపం



పెద్దాపురం, మేజర్‌న్యూస్: పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ సోమవారం ఉదయం ఆకస్మిక మృతి చెందారు. వీరి మృతికి సంతాపంగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం మూడు రోజుల పాటు పూజలు, దర్శనాలు నిలిపివేశారు. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ వీరి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసినవారిలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## పిజిఆర్ఎస్, సర్వే, రైతు పంట వివరాలు నమోదు, ఇండ్ల నిర్మాణం, డ్వామా తదితర శాఖల పనితీరుపై సమీక్ష




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సరైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు. సోమవారం రాత్రి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టరేట్ దృశ్య మాధ్యమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్, సర్వే, రైతు పంట వివరాలు నమోదు , ఇండ్ల నిర్మాణం , డ్వామా తదితర శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు మాట్లాడుతూ, రాష్ట్రంలో గృహ నిర్మాణ పనుల ప్రగతి లో 10,794 ఇండ్ల నిర్మాణం కు గాను 4604 ఇళ్లని 43 శాతం పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. గత ఏడు రోజుల పనితీరు 1232 కన్వర్షన్ లో 254 (21 శాతం) మాత్రమే లక్ష్యాలను సాధించడం పై వివరణ కోరారు. మార్చి 31 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రోజువారీ లక్ష్యంగా చేసుకొని ప్రగతి చూపాలని సూచించారు. డ్వామా ఉపాధిహామీ పథకం కింద 53 లక్షల పని దినాలకి గాను 49.18 లక్షలు (92.79%) సాధించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పీజీఆర్ఎస్ , వ్యవసాయ, సర్వే, ఎమ్ ఎస్ ఎమ్ ఈ, తదితర శాఖల పనితీరు పై సమీక్షించారు. ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, సిపిఓ ఎల్ అప్పల కొండ, ఇతర అధికారులు పాల్గొన్నారు

# యువత పోరు పోస్టర్ ఆవిష్కరించిన పిల్లి సూర్యప్రకాష్



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో రామచంద్రపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, డా బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ కొత్తపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు మరియు యువతతో కలిసి యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్చి 12వ తేదీన యువత పోరు అనే కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఆ కార్యక్రమానికి అందరూ వచ్చి జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు అరికట్టేందుకు మేధావులు మౌనం వీడాలని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల నిధులతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మిస్తే వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు వారి అనుచరులకు తక్కువ రేటుకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ విధానాల వల్ల పేద విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను ప్రశ్నించేందుకు రాష్ట్రంలో మేధావులు మౌనం వీడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు గొల్లపల్లి డేవిడ్ రాజు, కర్రీ నాగిరెడ్డి కప్పల శ్రీధర్, మార్గాన్ని గంగాధర్, తోరాటి లక్ష్మణరావు, తమ్మన శ్రీనివాస్, గొలుగురి మునిరెడ్డి, కూడుపుడి శ్రీనివాస్, రెడ్డి తాతజీ, యువజన విభాగం అధ్యక్షులు వర్మ, సుధాకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 13న ఉచిత నేత్ర శిభిరం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పిఠాపురం రోడ్డులోని పాత ఎమ్మార్వో కార్యాలయం వద్దగల ఆంధ్ర జూబిలీ బాప్టిస్ట్ చర్చిలో ఈనెల 13వ తేదీ గురువారం ఉచిత నేత్ర శిభిరం నిర్భహిస్తున్నట్టు సంఘ అధ్యక్షులు బిఎస్ వందనం, రెవ, డా. బి కిరణ్ కుమార్, నాయకులు ఐఈ జీవన్ కుమార్ లు చెప్పారు. సోమవారం వారు మాట్లాడుతూ కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆంధ్ర జూబిలీ చర్చి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిభిరం జరహోనున్నట్టు చెప్పారు. శిభిరంలో కంటి సమస్యల కారణంగా ఆపరేషన్ లు అవసరమైన వారిని ఎంపికచేసి కాకినాడ శ్రీ కిరణ్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారాని చెప్పారు. సామర్లకోట పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొని శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్బంగా నిర్వాహకులు తెలిపారు.

## ఓట్లు పడలేదని రోడ్లు వెయ్యడం లేదంటూ వినతి



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓట్లు పడలేదని రోడ్లు నిర్మించడం లేదంటూ వార్డుకు చెందిన ప్రజలు మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య కు ఫిర్యాదు చేశారు. సోమవారం 13వ వార్డు వైసీపీ కౌన్సిలర్ నేతల హరిబాబు ఆధ్వర్యంలో పలువురు ప్రజలు మున్సిపల్ కమిషనర్ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డులో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఎక్కువ ఓట్లు పడలేదని తమ వార్డులో రహదారుల నిర్మాణాలు చేపట్టడం లేదంటూ విన్నవించారు. చివరకు రోడ్ల నిర్మాణానికి వేసిన మెటీరియల్ సైతం వెనక్కి తీసుకొని పోయారంటూ వారు ఆరోపించారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ఆలోచించి పట్టణ అభివృద్ధి పథకంలో భాగంగా తమ వార్డులో అవసరమైన చోట్ల రహదారులు నిర్మించాలని, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణకు ఘనస్వాగతం









**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం కాకినాడకు విచ్చేసిన భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జిల్లా నాల్గవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిరుపమ, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు పుష్పగుచ్చాలు, పూలమొక్కలు అందించి సాదర స్వాగతం పలికారు. జస్టిస్ ఎన్.వి.రమణ మంగళవారం ఉదయం 9 గంటలకు అన్నవరం సత్యనారాయణస్వామిని దర్శించుకోనున్నారు.

అనంతరం ఆయన అక్కడి నుంచి తిరిగి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్‌కు పయనమవుతారు.

## సామర్లకోట రైల్వే స్టేషన్లో అంగన్వాడీల అడ్డగింపు..



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ చలో అమరావతి కార్యక్రమానికి బయలుదేరిన అంగన్వాడీలను సామర్లకోటలో పోలీసులు అడ్డగించారు. సోమవారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్ సిబ్బందితో కలిసి అంగన్వాడీలను నిలువరించారు. వారు అమరావతి వెళ్లకుండా వారిని అడ్డగించి వెనుకకు పంపివేశారు. దీనిపై అంగన్వాడీలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 42 రోజులు పాటు సుదీర్ఘ నిరాహార దీక్షల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి పది నెలలు గడుస్తున్న పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. తమ డిమాండ్లు సాధించుకునేందుకు చలో అమరావతి కార్యక్రమం చేపడుతుండగా అంగన్వాడి నాయకులను, కార్యకర్తలను ఎక్కడకక్కడ నిర్బంధించడంతో పాటు హౌస్ అరెస్టులు చేస్తూ కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కనీస వేతనాలు పెంచి, గ్రాడ్యుటి అమలు చేసి, యాప్ ల పని భారము తగ్గించి, అంగన్వాడీ సమస్యలు పరిష్కరించుకుంటే గతంలో వైసిపి ప్రభుత్వానికి ఏర్పడిన పరిస్థితే కూటమి ప్రభుత్వానికి ఎదురవుతుందని ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులు హెచ్చరించారు.

## గీత కులాలకు కేటాయించిన బ్రాందీ షాపు ప్రారంభం

**ఆలమూరు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించిందని మండల కూటమి నాయకులు కొనియాడారు.మండలంలోని నర్సిపూడి గ్రామం లో ఇటీవల నిర్వహించిన గీత కులాలకు సంబంధించిన లాటరీ విధానంలో షాపును దక్కించుకున్న లబ్ధిదారుడు గుత్తుల శ్రీనివాస్ మద్యం షాపును ఏర్పాటు చేసుకున్నారు.సోమవారం గ్రామంలో గీత కులాలకు దక్కిన వైన్ షాప్ ను దేవి వైన్స్ పేరుతో మండల కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ ఈ షాపుల ద్వారా మా వృత్తికి నిలువలేకుండా పోయిన జీవనోపాధికి తిరిగి ఊపిరి లభించిందని,ఇంతటి అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్, ఈదల సత్తిబాబు, ఒక్కపట్ల లక్ష్మణ్ రావు, తాడి శ్రీనివాస్ రెడ్డి,కేత శ్రీను,కాసా సాగర్, చెలబోయిన శ్రీనివాసు, దంగేటి బాపనయ్య,కాలా జయరాజు,కేతా రాంబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "పిజిఆర్ఎస్ - మీ కోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలి

– డివిజనల్ పరిపాలన అధికారిణి యం.సుజాత



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయిలో పరిష్కారం చెయ్యాలని సబ్ కలెక్టర్ కార్యాలయ డివిజనల్ పరిపాలన అధికారిణి యం. సుజాత డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "పిజిఆర్ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 5 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదారునికి సంతృప్తి వ్యక్తం చెందేలా చూడాలని కోరారు.

# విజేత డిపాజిట్ దారులకు తీపి కబురు

- త్వరలో కోర్టు ద్వారా డిపాజిట్లు తిరిగి చెల్లింపు
- లిక్విడేటర్ నియామకం



**అనకాపల్లి, మేజర్ న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా డిపాజిట్ సొమ్ము కోసం ఎదురుచూస్తున్న విజేత ఆగ్రో ఫామ్స్ డిపాజిట్ దారులకు త్వరలోనే డబ్బులు లిక్విడేటర్ ద్వారా చెల్లిస్తామని హైకోర్టు జడ్జి ఆనందరావు తెలిపారు అని విజేత డిపాజిట్ దారుల సంక్షేమసంఘం అధ్యక్షులు నారాయణరావు మరియు సెక్రటరీ సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లిలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ విజేతసంస్థను నమ్మి చాలామంది పెట్టుబడి పెట్టారని..2002 సంవత్సరం నుండి డిపాజిట్ దారులకు మెచ్యూరిటీ ఇవ్వకుండా విజేత సంస్థ మోసం చేసిందని తెలిపారు. డిపాజిట్ దారులకు వెంటనే డబ్బులు చెల్లించాలని 2002 నుండి 2005 మధ్యలో ధర్నాలు రాస్తారోకోలు సమ్మెలు నిరాహారదీక్షలు చేపట్టామని చెప్పారు..ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా డిపాజిట్ దారుల ప్రోత్సాహంతో పట్టువదలని విక్రమార్కుడి లాగ డిపాజిట్ డబ్బులు కోసం పోరాడామన్నారు...మన ప్రయత్నాలు అన్నీ ఫలించి ఇన్నాళ్లకు హైకోర్టు నుండి మనకు అనుకూలంగా తీర్పు వచ్చింది అని చెప్పారు.ఈ సమస్య ను వెంటనే పరిష్కరించుమని లిక్విడేటర్. నియమించారని చెప్పారు.అందుచేత డిపాజిట్ దారులు వెంటనే వారి దగ్గర వున్న బాండ్లు, రసీఫ్స్, పాసబుక్ లు జీరాక్స్ తీసి 20రూపాయల స్టాంప్ పేపర్ మీద నోటరీ చేయించి 10 రోజుల్లోగా అనకాపల్లి విజేత డిపాజిట్ సంక్షేమ సంఘం కార్యాలయం లో అందజేయాలని చెప్పారు. ఎవరు అయితే జిరాక్స్ లు అందచేస్తారో వారికి మాత్రమే డబ్బులు నెఫ్ట్ ద్వారా చెల్లిస్తారని చెప్పారు. దీని నిమత్తం 29/1/25 న ఆంధ్రజ్యోతి పేపర్‌లో ప్రకటన కూడా ఇచ్చారని చెప్పారు. అందువల్ల డిపాజిట్ దారుల అందరూ సహకరించాలని కోరారు. విజేత డిపాజిట్ దారులకు ఏమైనా వివరాలు కావాలంటే 6301566542 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని చెప్పారు.

# మెగా డి.యస్.సి. పరీక్షలకు ఆన్-లైన్ ద్వారా ఉచిత శిక్షణ...

- జిల్లా బిసి సంక్షేమ అధికారి బి.శశాంక



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బి.సీ స్టడీ సర్కిల్, రాజమహేంద్రవరం బీసీ స్టడీ సర్కిల్ నందు మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఆన్-లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి / బిసి స్టడీ సర్కిల్ సంచాల కులు బి శశాంక సోమవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు టెట్ (టీచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన వారికి తూర్పుగోదావరి జిల్లా వాసులకు మాత్రమే బి. సి.. మరియు కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత ఆన్-లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరించునున్నట్లు తెలిపారు. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు మరియు టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుదురు. ఈ శిక్షణ కొరకు మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు చేసుకోవలసి ఉంటు ందని తెలియజేశారు. మెగా డి.యస్.సి. ఆన్-లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఏలిజి బిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్, ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో, వై-జంక్షన్,రాజమహే ంద్రవ రం కార్యాల యము నందు నేరుగా మీ దరఖాస్తులు అం దజేయవలెను. మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు పత్రా లను బిసి స్టడి సర్కిల్ నుండి పొందవచ్చును. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాల యమునుగా ,ఫోన్ నెంబరు 9393934825, 97053 26221,9000058102లను సంప్రదించగలరని తెలియజేశారు.



# ఘనంగా కరప వెంకన్న కల్యాణం

- భారీగా తరలివచ్చిన భక్త బృందం - ప్రత్యేక ఆకర్షణగా దేవాదాయ అధికారుల బృందం

**కరప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం కరపలోని వేణుగోపాల స్వామి ప్రాంగణంలో ఉన్న స్వయంభు శ్రీ భూ సమేత వెంకటేశ్వరస్వామివారి వార్షిక కళ్యాణం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. భారీగా భక్తులు తరలివచ్చారు. దేవాదాయ శాఖ కాకినాడ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానం ఈవో సౌజన్య, తొలి తిరుపతి శృంగార వల్లభస్వామి ఈవో వడ్డి శ్రీనివాస్, కాకినాడ మార్కెట్ నూకాలమ్మ ఆలయ ఈవో ఎం.మురళి వీరభద్రరావు, కరప గ్రూపు దేవస్థానంల ఈవో కే.తిరుమల రవితేజ, పుట్టకొండ, తంటికొండ దేవస్థానంల ఈవో వద్దాది సత్తిబాబు, సర్పవరం భావన్నారాయణ స్వామి ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ, పిఠాపురం పాదగయ ఈవో కాట్నం జగన్మోహన్, శ్రీనివాస్ తదితరులు విచ్చేసారు. అర్చక బృందం అనంతచార్యులు, దీక్షితులు, సూర్యనారాయణ, వంశపారంపర్య ధర్మకర్త గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం జరిగింది. దేవాదాయ శాఖ అధికారులు వారి వారి ఆలయాల తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ముత్యాల తలంబ్రాలు భక్తులు అందజేశారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- దయల్ యువర్ కమిషనర్,ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన




**కాకినాడ, మేజర్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఐదుగురు డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 40 (కార్పొరేషన్‌లో 27, కలెక్టరేట్‌కు 13)కి పైగా సమస్యలపై అర్జీలు అందాయి.వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్‌లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అధినేత ఆదేశాలే శిరోధార్యం

- మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** తమ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాలే తనకు శిరోధార్యమని, గత 23 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించడమే తనకు పెద్ద పదవి అని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే టిడిపి అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తలు నాయకులతో సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతో నా ప్రయాణం 23 సంవత్సరాలుగా కొనసాగుతుందని, పిఠాపురం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, రైతులకు, ప్రజలకు సేవ చేస్తున్నానని, ఈ అవకాశమే నాకు పెద్ద పదవన్నారు. పదవి ఉన్నా... లేకపోయినా పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం, నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేశానని తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు యొక్క ఆదేశాలు, నిర్ణయాలు మరియు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు పార్టీ రథసారధి నారా లోకేష్ యొక్క ఆదేశాలు, నిర్ణయాలకు నేను, నా కుటుంబం మరియు పిఠాపురం తెలుగుదేశం పార్టీ కుటుంబం ఎప్పుడు శిరసావహిస్తా మన్నారు. గత ఎన్నికల్లో కూటమి నిర్ణయానికి కట్టుబడి అందరూ నాతో సహా భార్య, పిల్లలతో కష్టపడి పనిచేసి అధినేత మాట నిలబెట్టామని, మా పిఠాపురం తెలుగుదేశం పార్టీ కుటుంబం క్రమశిక్షణకు మారు పేరన్నారు. ఇంత పెద్ద తెలుగుదేశం పార్టీ కుటుంబంలో... పదవుల కోసం ఎంపిక చేసేటప్పుడు పార్టీ అధ్యక్షుడు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, అవన్నీటిని అర్థం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వర్గాల పిల్లలను కూలీలుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర...



జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఈ నేల 12న కాకినాడలో జరగబోయే యువత పోరు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. పేద వర్గాల పిల్లల చదువులకు అడుగడుగునా అడ్డు తగులుతూ వారి భవిష్యత్తును అంధకారంలో ముంచాలని చూస్తున్న కూటమి ప్రభుత్వాన్ని అందరు గట్టిగా నిలదీయాలన్నారు. కూటమి ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా పోరాడితేనే పేద కుటుంబాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. బూటకపు మాటలతో, తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తోట నరసింహం అన్నారు.

## వైఎస్ఆర్సిపి యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

- పోస్టర్ ఆవిష్కరించిన పిఠాపురం ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేదీన జరగనున్న "యువత పోరు" కార్యక్రమ పోస్టర్ ను పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 12వ తేదీన జరగనున్న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు అనేక హామీలను ఇచ్చి వారందరినీ మోసం చేసిందని, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి వంటి హామీలను ఇచ్చారని, వాటిని అమలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తూ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కాకినాడ బాలా త్రిపుర సుందరి గుడి వద్దకు చేరుకోవాలని, అక్కడి నుండి వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఠాపురంలో 14న నిర్వహించనున్న జనసేన పార్టీ

# ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**- పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లిశెట్టి**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈ నెల 14న నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లి శెట్టి సత్యనారాయణ కోరారు. మండలంలోని జడ్డంగి శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో పార్టీ మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ లను పార్టీ శ్రేణుల తో కలిసి ఆవిష్కరించారు. కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవంలో సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యకర్తలను, అభిమానులను తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు గంగులయ్య సూచనలతో ఇప్పటివరకు ఏజెన్సీ11 మండలాల్లో జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలతో సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరినీ ఆవిర్భావ సభకు తరలించేందుకు జన సైనికులు కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రత్యేక సమస్యలు ఉన్నట్లు జన సైనికులు తను దృష్టికి తెచ్చారని ఈ సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశ గా పని చేస్తామన్నారు. కొత్తగా పెళ్లయిన జంట సంక్షేమ పథకాలు పొందాలంటే మ్యారేజ్ సర్టిఫికేట్ తప్పనిసరని దీనిపై యోచిస్తున్నట్లు ఆయన తెలిపా రు. పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని విద్యా, వైద్యంకు కూటమి ప్రభుత్వం పెద్దపేట వేయడం జరుగుతుందని బొల్లి శెట్టి అన్నారు. విప్లవ వీరుడు సీతారామరాజు విల్లు తోనే బ్రిటిష్ వారిని గడగడ లాడించారని అలాంటిది ఈ ప్రాంతంలో క్రీడలకు సంబంధించి ప్రతి గ్రామాల్లో పాఠశాలలతో పాటు క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తే యువత క్రీడలలో నైపుణ్యత పొంది ప్రపంచ దేశాల్లోనే ఇండియా నెంబర్ వన్ అవుతుందని తద్వారా గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కొందరు ఆర్ అండ్ బి వైద్యులు పేషెంట్లను కార్పొరేట్ హాస్పిటల్‌కు పంపించడంతో నిలువునా దోసెశిస్తున్నారని ఈ తరుణంలో పవన్ కళ్యాణ్ వైద్యం అందరికీ అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తున్నట్లుఆయన పేర్కొన్నారు. గిరిజనులు ఉపాధి కల్పన కొరకు ఈ ప్రాంతంలో లభించే అటవీ ఉత్పత్తులు నిమిత్తం జీడి, అడ్డాకులు తదితర పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్ ప్రసంగి ఆదినారాయణ,కుర్ల రాజ శేఖర రెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలీగల్ సెల్ ఉపయోధ్యక్షులు,కాకి స్వామి, పార్టీ మండల అధ్యక్షులుబొదిరెడ్డి త్రిమూర్తులు, జనసేన నాయకులు,గుర్రం సాయి, మండల ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట సత్య అప్పారావు. యువజన అధ్యక్షులు. కొచ్చా లోకేష్,బొదిరెడ్డి రాజు, జనసేన వీర మహిళపాతర సీతామహాలక్ష్మి, పోకల మల్లికాసులు, గోకురుబోయిన అరుణ, అధిక సంఖ్యలో జన సైనికులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక


**- మీ కోసంలో ప్రజల నుంచి 22 అర్జీలు -కేతన గార్గ్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన"పి జి ఆర్ ఎస్ - మీ కోసం"లో ప్రజల నుంచి 22 అర్జీలను స్వీకరించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ కేతన్ గర్గ్ తెలియ చేశారు.సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజల నుంచి కమీషనర్ అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కేతన గార్గ్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థ పరిధిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణా, మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

# మహిళా దినోత్సవంలో మహిళా కౌన్సిలర్‌లకు

# సమాచారం లేకపోవడంతో - మండిపడ్డ కౌన్సిల్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘం అధికారులు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు సూచించారు. సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. అనంతరం కౌన్సిల్ అజెండాలోని పలు అంశాలు, అభివృద్దిపై చర్చించడం జరిగింది.కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కర్, విజ్ఞపు రాజశేఖర్‌లు మాట్లాడుతూ పెద్దాపురం పురపాలక సంఘంలో కౌన్సిల్‌లో 14మంది మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్ మహిళలు ఉండగా, మెప్మా ఆధ్వర్యంలో శనివారం మెప్మా కార్యాలయం నందు మహిళా దినోత్సవం కౌన్సిలర్‌లకు, ఛైర్‌పర్సన్‌కు తెలియపరచకుండా నిర్వహించడం ఎంతవరకు సమంజసమని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతిని, మెప్మా సిఎంఎం భ్రమరాంబను వారు నిలదీశారు. దీనిపై జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని కమీషనర్‌ను కోరారు. కమీషనర్ సమాధానం తెలుపుతూ ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని ఆమె హామీ ఇచ్చారు. 26వ వార్డు కౌన్సిలర్ యర్రా శ్రీను మాట్లాడుతూ తన వార్డులో పందులు గుంపులు, గుంపులుగా పెరిగిపోయి, ఇళ్ళల్లోకి వచ్చేస్తున్నాయని, దీనిపై ఫోటోలు, వీడియోలు తీసి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు పంపించగా, ఆయన కనీసం స్పందించలేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను కోరారు. దీనితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలో సమస్యలపై సమావేశంలో లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, మున్సిపల్ డిఇ ప్రకాశరావు, ఆర్వో చంద్రశేఖరం, మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, ఏఇలు ఉమామహేశ్వరి, జాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర్, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో కారు దగ్గం

**- తృటిలో తప్పిన పెను ప్రమాదం**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి నయారా పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారిలో ఆగి ఉన్న కారు సోమవారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు వ్యాపించి దగ్గం అయింది. మండలంలోని లాగరాయి గ్రామానికి చెందినగంటిమెల్ల సన్యాసిరావుకు చెందిన కారులో ఇద్దరు వ్యక్తులు లాగరాయి నుండి రాజవొమ్మంగి సాయి కిరణ్ కాన్వెంట్‌కు పిల్లలను తీసుకెళ్లడానికి వచ్చి రోడ్డు ప్రక్కన పార్కింగ్ చేయడం జరిగింది. ఈ తరుణంలో కారు ఇంజన్ నుండి మంటలు చెలరేగడంతో స్థానికులు, బంక్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదం రేడియేటర్లో వాటర్ లేకపోవడం వల్లే జరిగిందని మెకానికర్లు తెలిపారు. కారు రన్నింగ్‌లో మంటలు వ్యాపిస్తే పెను ప్రమాదం జరిగి ఉండేది.

# ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకల ఏర్పాట్లు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా ప్రారంభ కార్యక్రమంను చాలా ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈఆదివారం రాజమండ్రీ రాజీవ్ నగర్ (కలెక్టర్ ఆఫీసు వెనుక) వద్ద “ఉచిత వైద్య శిబిరం”కోసం అన్ని ఏర్పట్లూ చేయడం జరుగుతుంది.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

**- జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ పిప్పర రవి**



**పెరవలి, మేజర్‌న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం శాసన సభ్యులు, మంత్రి వర్యులు కందుల దుర్గేష్ నాయకత్వం లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు భారీ గా పెరవలి మండలం నుండి జనసేన నాయకులు, జనసైనికులు,కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి పిలుపునిచ్చారు. స్థానిక పెరవలి దీపిక కన్వెన్షన్ నందు మార్చి 10వ తేదీ సోమవారం పెరవలి మండల జనసేన గ్రామ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, ఎంపీటీసీ, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. మార్చ్ 14 న పిఠాపురం చిత్రాడ జరగబోయే సభ కు ప్రతీ గ్రామం నుండి భారీగా జనసైనికులు తరలి వచ్చి, పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంను బలపరచాలని కోరారు. పెరవలి మండలం నుండి సభకు వెళ్లే కార్యకర్తలుకు, ప్రజలకు బస్సులు, ఆహారం, మజ్జిగ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ సభలో అధ్యక్షులు పార్టీ బలోపేతంకు, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని జిల్లా కార్యదర్శి తులా చినబాబు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి లు పాల వీరాస్వామి, కాకర్ల నాని, మండల నాయకులు సంగీత నాగు, నందిప చక్రవర్తి, ఆకుల సుబ్బారా యుడు,నాగిరెడ్డి నాగేశ్వరావు, రేలంగి రాజేష్, పుల్లశేఖర్,చెంగల రావు, కోలాసీతయ్యనాయుడు, సత్తిబాబు, వీరవల్లి శ్రీనివాస్, సి హెచ్ మూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.